# ఒంటె పప్పెట్ సూచనలు

ఒంటె సాహసాలు అనే విబిఎస్ కార్యక్రమంలో ప్రతి రోజు కామెలోట్ మరియు కామెలియ మధ్య జరుగు పప్పెట్ షోను మీకోరకు వ్రాయబడియున్నది. మీ విబిఎస్ కార్యక్రమములో ఈ ఒంటెలును గూర్చి పిల్లలు తెలుసుకొనుటకు ఉత్సాహం చూపుతారు. ఈ రెండు పప్పెట్లను తయారుచేయుటకు అవసరమైన నమూనాలు మరియు సూచనలను ఇచ్చుటకు మేము ఎంతో సంతోషించుచున్నాము. మీరు మీకు అనుకూలమైన వస్తువులను లేక మీకు తక్కువ ధరకు సులబంగా దొరికే వాటిని ఉపయోగించగలరు.

1. మీకు అవసరమైన వస్తువులను సేకరించండి.
   - కత్తెర
   - పెన్సిల్ (బట్టపైన నమునాను గీయడానికి)
   - అంటు (బట్ట మీద తొందరగా అంటుకునేది: సిలికాన్ లేక హాట్ గ్లూ)
   - బొమ్మలో కూర్చుటకు దూది లేక బాటింగ్, క్విల్టింగ్ లైనింగ్ కూడా ఉపయోగించవచ్చు, 1/2 మీటర్
   - కార్డుబోర్డు (నోటిని బలపరచడానికి)
   - పెద్ద బెజ్జం ఉన్న సూది
   - తెలికయైన దారం లేక ఉలన్
   - చిన్న పాంపాంలు (గుండ్రటి ఉలన్ బాల్)
   - 1 మీటర్ ఒంటె రంగు ఫెల్ట్
   - ముదురు రంగు ఫెల్ట్ చిన్న ముక్క (ముక్కు కొరకు నల్లటి లేక గోధుమ రంగు), ఎర్రని ఫెల్ట్ చిన్న ముక్క (నోటికొరకు), మరియు చెవులకు అవసరమైతే గులాబీ రంగు ఫెల్ట్ వాడవచ్చు.
2. పిడిఎఫ్ నమూనాను డౌన్లోడ్ చేసుకొని పెద్ద కాగితం యొక్క రెండు ప్రింట్లు 11X17 కాగితం లేక A3 కాగితంలో తీసుకోండి (లేక చిన్న చిన్న ప్రింట్లు తీసుకొని వాటిని ఒకటిగ అంటించండి). A4 లేక లెటర్ కాగితంలో చిన్న కాగితపు ప్రింటును తీయండి.
   - ఒంటె తల నమూనా
   - నోటి నమూనా
   - ముక్కు నమూనా
   - చెవి నమూనా

ఒంటెకు అవసరమైన బట్టను కొనండి. మేమైతే ఫెల్ట్ బట్టను ఉపయోగించమని చెబుతాం ఎందుకంటే అది బలముగ ఉంటుంది మరియు తొందరగా రంగు వదలదు. అయితే, మీకు తక్కువ కర్చుతో సులబంగా దొరికే ఏ వస్త్రమునైన వాడవచ్చు. మేమైతే బలమైన లేక గట్టిగ ఉండే బట్టను ఉపయోగించమని చెబుతాం.

క్రింద ఇవ్వబడిన బట్ట కొలతలు కేవలము అంచనాలు మాత్రమే, మీ దగ్గర తగినంత బట్ట ఉండులాగున చూసుకోనుటకు మీరు నమూనాలను అంగడికి తీసుకొని పోవచ్చు.

ఒంటె రంగు, లేత గోధుమ రంగు లేక బిజ్ 1 మీటర్


ఎరుపు 1/8 మీటర్

గోధుమ లేక నలుపు 1/8 మీటర్ (కుదురుతే ఇంకా తక్కువ తీసుకోండి)


ఉలన్ : వెంట్రుకల కొరకు గోధుమ రంగు 1/4 ప్యాక్.

13ఎంఎం పాంపాం (గుండ్రటి ఉలన్ బాల్) కొరకు మల్టీకలర్ ఉలన్ 1/3 ప్యాక్

## మీ పప్పెట్ తయారీ చేయు విధానము




1. శరీరం మరియు నోరు కొరకు బట్టను కత్తిరించండి.
   - శరీరం కొరకు రెండు భాగాలూ కత్తిరించండి.
   - నోరు కొరకు ఒక భాగం కత్తిరించండి.
2. తలయొక్క రెండు ముక్కలను కలిపి కుట్టండి కానీ నోరు మరియు మీరు చేయి లోపలి పెట్టె క్రింది భాగములను కుట్టవద్దు.
3. నోటి పై భాగముగానున్న రెండు ముక్కలను ఒక్కటిగా కుట్టండి మరియు సేరుగా కత్తిరించబడిన వైపు కుట్టకుండ వదలండి. ఇదే విధంగా క్రింది భాగమును కూడా కుట్టండి. ఇప్పుడు తల భాగము ప్రక్కన ఇవ్వబడిన స్థలములో పొట్టిగానున్న ఈ నోటి భాగములను కుట్టండి. పొడువుగావున్న భాగమును నోటి లోపలి భాగముకొరకు వదలండి.
4. కుట్టబడిన బట్టను తిరగవేసి, నోటి భాగముకొరకు కుట్టకుండ వదిలియున్న స్థలములో ఎర్రని ఫెల్టును పిన్నుల సహాయంతో కూర్చండి. ఎర్రని నోటి భాగమును అర్ధముకు మడచి నోటి మూలలు ఎక్కడకి వస్తాయని




అంచనవేసి నోరు సరిగ్గా తెరుచుకుంటుందో లేదో అని గమనించండి. ఇప్పుడు ఎర్రని మూతిని జాగ్రతగా కుట్టండి అలాగే దానిని తల భాగముతో చేర్చి కుట్టండి.

5. కుట్లన్ని లోపలకి వెళ్ళు రీతిగా తల భాగమును సరియైన ప్రక్కకు తిరిగివేయండి. నోటి లోపలి భాగము కొరకని కార్డుబోర్డు ముక్కలను కత్తిరించండి. ఒకవేళ మీరు కార్డుబోర్డు డబ్బాను ఉపయోగించుచుంటే అది సులువుగా మడతపడే నిలువు సారలుపైన కాకుండా అడ్డంగా కత్తిరించడానికి ప్రయత్నించండి. దానిని అర్ధంగా కత్తిరించి క్రింది భాగము పైన పై భాగమును టేప్ ద్వారా అతికించండి, అతికించేటప్పుడు 2 సెన్టిమిటార్ తెరపిని వదలండి.
6. లోపల కూర్చే వస్త్రమును (దిండ్లలో కూర్చబడిన దూది) నోరంత పొడవు మరియు లావుగా చుట్టబడునంత వెడల్పుగా రెండు ముక్కలుగా కత్తిరించండి, ఇప్పుడు దానిని ముక్కు పై భాగము అలాగే క్రింది భాగములో బాగా కూర్చండి. ముక్కు దృడంగా ఉండునట్లు చూసుకోండి. మీరు పప్పెట్టును ఆడించేటప్పుడు మీ చేయి కార్డుబోర్డును తాకేలగా ఉండాలి. అదేవిధంగా తల భాగములో కూడా దూదిని కూర్చండి, ముకము మరియు తల భాగాలలో గట్టిగ కూర్చండి, అందులో కొంత మెడవరకు వచ్చులాగున చూసుకోండి. మీరు పప్పెట్టును ఆడించేటప్పుడు మీ చేయి మెడ ముందు నోటి దగ్గర ఉంటుంది.
7. మీ చేతి చుట్టూ ఉలన్ను చుట్టుకోండి, చుట్టేటప్పుడు మీ వెళ్ళను తెరచియుంచండి అప్పుడు ఆ ఉలన్ను సులువుగా చేతినుండి తీయవచ్చు. దానిని మధ్యలో కట్టి, ఉలాన్ పోగులు "వెంట్రుకలు" లాగా ఉంచి ఒంటె తల మీద సిలికాన్ గ్లూతో అంటించండి.
8. కన్ను రెప్పలు అవసరమైతే (కామేలోట్ చేసిన విధంగా) కాగితంలో నమూనాను గీసి దానిని ఒంటె రంగు ఫెల్ట్ పైన గీసి, దానిని కత్తిరించండి. మొదట ముఖము మీద కళ్ళను అంటించండి, తర్వాత కన్ను రెప్పలను మధ్యలో చేతితో పట్టుకొని జాగ్రతగా అంటించండి. మీరు కామేలియ చేసేటప్పుడు, అంగడిలో దొరికే నకిలీ కన్ను రెప్పలను అంటించవచ్చు లేక ముదురు రంగు ఫెల్ట్ కత్తిరించి అంటించవచ్చు.
9. నమూనాలో ఉన్న రీతిగా చేవ్వులను పెద్దవిగా ఉంచవచ్చు లేకపోతే వాటిని కొంతవరకు కత్తిరించవచ్చు. కామేలియాకు చేసిన విధంగా గులాబీ ఫెల్ట్ ఇష్టముంటే అతికించండి. గులాబీ రంగు ఫెల్ట్ అతికించిన తర్వాత మేము దాని చుట్టూ హేమ్మింగ్ చేసాము, దీని ద్వారా చెవికి అంటించిన గులాబీ రంగు ఫెల్ట్ బలంగా ఉంటుంది మరియు ఎక్కువ నిండుతనమును ఇస్తుంది. తలపైన ఏ స్థలములో



చెవిని అతికించాలని నిర్ణయించుకొండి. చెవులు మీకు ఎలాగ ఇష్టమో అంటే అవి వ్రేలాడుతుండాల లేక లోపలికి కూర్చాబడాల లేక కొంత వంకరగానైన అతికించండి. చెవులను అంటించడానికి హాట్ గ్లూ చాలా ఉపగకరంగా ఉంటుంది.

10. కామేలియాకు ముక్కు అంటించడం చాలా సులభం.



దానికొరకు నల్లటి ఫెల్టును ముక్కులాగా కత్తిరించి దానిని కామేలియా ముఖముకు అంటించండి. కామేలోట్ ''ముక్కు రంధ్రాలు'' కనబడకుండా మరియొక్క ఫెల్టును అదనంగా అంటించండి, దీని ద్వారా పప్పెట్ ముక్కుకు కొంత పరిమాణం పెరుగుతుంది మరియు ముక్కు కొంత పెద్దదిగా కనబడుతుంది.

11. కామేలియా యొక్క మస్తీబు అనగా ఒంటెను నియంత్రణలో ఉంచుటకు ఉపయోగించే పరికరము మరియు ముస్తాబు కొరకు ఒక ఎంబ్రాయిడరీ దారంకు పాంపాంలు కూర్చి వాటిని కొంతకొంత దూరములో ఉంచండి. దీనిని మీకు ఇష్టమొచ్చిన రీతిలో కామేలియా ముఖము మీద అతికించండి. కామేలోట్కు రిబ్బన్ ఉపయోగించి ఇదేవిధంగా ముస్తాబు చేయవచ్చు. రిబ్బన్ను నాలుగు ప్రేళ్ళు చుట్టూ చుట్టుకొని, దానిని జాగ్రతగా తీసి, దారాలు ప్రక్కకు పోకుండా దారపు గుచ్చాను (టాసెల్) గట్టిగ కట్టాలి. గుచ్చ కట్టబడని వైపు దారాలను కత్తిరించాలి. ముక్కుచుట్టు చుట్టబడి రిబ్బనుతో చేయబడిన అతని మస్తీబుకు దీనిని అంటించండి.

12. మీ పప్పెటుకు అనుకూలమైన స్వరము చేకూర్చి వినోదాన్ని పొందండి.